# కరీంనగర్ టు చిలుకూరు

"నాన్న రేపు ఆఫీసుకు లీవ్ పెట్టిరా. అమ్మ చిలుకూరు పోదామంటోంది" అమ్మాయి శృతి నుంచి ఫోను. స్వరంలో చిరుకోపం ధ్వనిస్తోంది.

ఆ కోపాన్ని అర్థం చేసుకున్న నేను మారుమాట్లాడకుండా 'సరే' అన్నాను.

'ఎప్పటినుంచో అంటూనే ఉంది మా ఆవిడ యశోద అబ్బాయికి ఉద్యోగం, అమ్మాయికి ఇంజనీరింగ్‌లో సీటు దొరికాక చిలుకూరు బోవాలె అని. అవి రెండూ నెరవేరాయి. ఆఫీసు పని ఒత్తిడివల్ల నేనే జాప్యం చేశాను' స్వగతంలో అనుకున్నాను. లీవ్ అప్లై చేసి ఇంటికి బయలుదేరాను. దార్లో ఇంటికి కావలసిన కిరాణా సామాను తీసుకుని ఇంటికి చేరుకున్నాను. బాత్రూమ్‌లో ఫ్రెషప్ అయి హాల్లోకి వచ్చాను. శృతి టవల్ అందించింది. తుడుచుకుని సోఫాలో కూచున్నాను.

యశోద టీ అందిస్తూ "ఏమయ్యా రేపు చిలుకూరు పోవాలె! ఆ మొక్కు అటే బోతంది. ప్రయాణానికి అన్నీ సిద్ధం చేస్తున్నాను. ఇంకేం నసపెట్టకు" అధికార స్వరంతో చెప్పింది.

"అట్లనే లేవోయ్! లీవ్ పెట్టుకునే వచ్చిన. హుకుం జారీ చేసినవ్ గదా"

టీ తాగుతూ టీ.వీ వాచ్ చేస్తున్నాను. వార్తలు... ముంబైలో తాజ్‌పై ఉగ్రవాదుల దాడి. రక్తసిక్తమైన శవాలు... తెగిన అవయవాలు... ఒళ్ళు గగుర్పొడిచే భయానక దృశ్యాలు... మనసంతా కకావికలమైంది. టీ.వీ బంద్ చేశాను.

"వంట తయారైంది. భోజనానికి రాండ్రి" వంటింటి నుంచి పిలుపు కడుపులో ఎలుకలు పరుగెత్తుతున్న శృతి చెంగున డైనింగ్ టేబుల్‌వద్ద వాలింది, అన్యమనస్కంగానే లేచాను. యశోదకివేవి తెలియవ్. భోజనాలు చేస్తున్నపుడు ఉగ్రవాదుల దాడి గురించి చెప్పాను.

"అయ్యో గట్లెట్ల జరిగింది! మనుషులకు ఏంపోయే గాలం!" నోరెల్లబెట్టింది.

"నాన్న గంతమంది చనిపోయిండ్రా ఇంక సేఫ్టీ ఎక్కడుంది?" ఆశ్చర్యపోయింది. భోంచేసి నేను, శృతి హాల్లో కూచొని టీ.వీ చూస్తున్నాం. సంవత్సరంలోని ముఖ్యమైన సంఘటనల సమాచారంతో దృశ్యాలనుచూపిస్తున్నారు. ఇటీవలి వరంగల్ ఇంజనీరింగ్ అమ్మాయిలపై ఆసిడ్ దాడి వార్తలు, తత్సంబంధ దృశ్యాలు ప్రసారం అవుతున్నాయి. "ఎన్ని చట్టాలు తెచ్చినా మహిళలకు భద్రత లేదే!' ఓ తండ్రిగా హృదయం మూలిగింది.

"నాన్నా ఈ క్రిమినల్ బ్రెయిన్ ఎక్కన్నుంచి డెవలప్ అవుతోంది?" ఎంతో ఆవేదనతో టీ.వీ చూస్తున్న శృతి అడిగింది.

"ఎక్కన్నుంచేటమ్మా ఇటీవల వస్తోన్న సినిమాలు, టీ.వీ కార్యక్రమాలు గమనించడం లేదా! ఎంత అసభ్యంగా ఉంటున్నాయో! నేరాలు... ఘోరాలు, క్రైమ్‌వాచ్, మిడ్‌నైట్ మసాలాలు, ఫ్యాషన్ షోలు... ఈ డిష్ కల్చరే యువత నేరప్రవృత్తికి, విషసంస్కృతికి కారణమవుతోంది"

నా మాటలు శృతి ఎంతో శ్రద్ధగా వింటోంది. ఇంకా ఎంతో దూరంగా ఆలోచిస్తున్నట్టు కనిపించింది. ఒక్కసారిగా చిమ్మ చీకటి. కరెంటు పోయింది. వార్తా వాహినికి అంతరాయం ఏర్పడింది. శృతి ఆలోచనలు తెగిపోయాయి.

"దిక్కుమల్ల కరెంటు గిప్పుడే బోవాల్నా...!!" విసుక్కుంటూ అగ్గిపెట్టె, కొవ్వొత్తి కోసం చీకట్లో పాతులాడుతోంది యశోద.

"నీకు ఎన్నోసార్లు చెప్పిన, ఏదన్నా వస్తువు తీస్తే ఎక్కడిదక్కడే పెట్టాల్నని! చీకట్లగూడ దొరుకాలె!" క్రమశిక్షణమీద ఓ క్లాస్ పీకాను.

"ఇగచాలు మీ దండకం. చీకట్లగూడ దంచుడేనా! మీ ఆఫీసులో అటెండర్లనుకున్నవా!"

"మరేంది కరెంటుపోయినప్పుడల్లా క్యాండిల్ కోసం వెతుకుతవ్" కోపంగనే అన్నాను.

ఇంతలోనే కండ్లు జిగేలుమంటు లైట్లు వెలిగాయి, అలసిపోయి బెడ్‌మీద వాలిపోయాను. దినపత్రిక తిరగేస్తు నిద్రలోకి జారిపోయాను. భళ్ళున తెల్లారింది. కాలకృత్యాలు తీర్చుకున్నాను. మొహం కడిగి యశోద ఇచ్చిన ఛాయ్ తాగాను. లాండ్రీకి వెళ్ళి ఇస్త్రీ బట్టలు తెచ్చాను. యశోద వంట చేసింది. శృతి బ్యాగ్‌లో బట్టలు సర్దింది.

పంజాల జగన్నాథం

ట్రింగ్... ట్రింగ్...మంటూ సెల్లుమోగుతోంది. లిఫ్టు చేశాను. హైద్రబాద్ నుంచి అన్న కొడుకు రఘు.

''ఏం బాబాయ్ బయలుదేరింగ్రా?''

''ఇప్పుడే బయలుదేరుతున్నాం'' చెప్పాను. బస్టాండ్‌లో పాప్‌కార్న్, వాటర్ పాకెట్, అల్లంరబ్బా, పల్లీ... అంటూ రకరకాల అరుపులు, జనం కిటకిటలాడుతోంది. అంతా కోలాహలంగా ఉంది. బస్సులకోసం జనం పరుగెత్తున్నారు. అంతా గజిబిజిగా ఉంది. సిటీకిపోయే బస్సులు రద్దీగా ఉన్నాయి.

ఎంతో కష్టపడి సీట్లు దొరకబట్టాను.

''అయ్యో వెనుకసీట్లా ఎత్తేస్తది!'' అసహనంతో ముఖం చిట్లించింది యశోద.

''ఇవ్వాళ రష్ ఎక్కువుంది. సర్దుకుపోవాలె తప్పదు'' ఆమెకంటె ఎక్కువ అసహనంగా చెప్పాను.

కండక్టర్ విజిలేసి 'రైట్' చెప్పాడు. బస్సు జర్కిచ్చు కుంటూ నెమ్మదిగా కదిలింది. క్రమంగా వేగం పుంజు కుంది. తల్లీ బిడ్డలు ముచ్చట్లల్ల పడ్డరు. కిటికి లోంచి ప్రకృతి అందచందాలు కనువిందు చేస్తున్నాయి. చల్లని గాలి రివ్వున వీస్తోంది. చెమటపట్టిన శరీరం ఆరుతోంది. కునుకు ఎప్పుడు పట్టిందో తెలియదు. బస్సు కుదుపుతో మెలుకువయింది. సిద్దిపేట వచ్చింది. బస్ స్టేషన్ బోసి పోయినట్టుంది. మనుషులు విసిరివేసినట్టుగా కనబడుతున్నారు.

''ఇక్కడ ఓ పదినిమిషాలు ఆగుతది. టిఫిన్ చేసే వాళ్ళు చేయండి'' కండక్టర్ చెబుతూ హోటల్‌కు దారి తీసిండు. ఎదురుగా ఉన్న హోటల్‌కు పోయి కూచున్నాం.

''అమ్మా శృతి ఏం టిఫిన్ కావాలి?'' అడిగాను. పూరి అని చెప్పింది.

''యశోదా నీకూ...?'' ఇడ్లీ...!

టిఫిన్ పూర్తి చేసి త్వరగాపోయి బస్సులో కూచున్నాం. సమయం మధ్యాహ్నం రెండుగంటలు దాటింది. బస్సు కదిలింది. కిటికీల గుండా గాలి దూరుతోంది. వాతావరణం చల్లబడుతోంది. బస్సులో రకరకాల చర్చలు సాగుతున్నాయి. తెలంగాణా ఉద్యమం... వై.ఎస్. ఆర్ జలయజ్ఞం, చిరు ప్రజారాజ్యం, బాబు 'మీకోసం' యాత్ర మొదల్కొని నిన్నమొన్నటి ముంబైలో ఉగ్రవాదుల దాడి, వరంగల్‌లో అమ్మాయిలపై ఆసిడ్ దాడి... నడుస్తూనే ఉంది. శృతి ఎమ్.పి3లో పాటలు వింటోంది. యశోద జోగుతోంది.

''నాన్నా జూబ్లీ బస్ స్టేషన్ వచ్చింది'' శృతి భుజం తట్టింది. ఉలిక్కిపాటుతో చుట్టూ చూశాను. ఆవులిస్తూ లేచాను. బ్యాగ్ భుజాన వేసుకుని బస్సు దిగాను. శృతి, యశోద సిటీ పరిసరాలను ఆశ్చర్యంగా పరికిస్తున్నారు.

''ఏయ్ ఆటో న్యూ బోయిన్‌పల్లి వస్తావా?'' అడిగాను.

''సరే'' అన్నట్లు తలూ

## భజనపరులు..!!

ఒకప్పుడు వివాహాది శుభకార్యాలకు
బాజాభజంత్రీలే ప్రత్యేక ఆకర్షణలు...!
ఆనంద భరితమైన నాదస్వర మాధుర్యాలు
ఆత్మీయ అతిథులకు అవి స్వాగత వచనాలు..!!
నేడు మారుతున్న కాలానికి అనుగుణంగా
అహో భజంత్రీలు అవతరిస్తున్న రోజులివి...!
ప్రముఖ వ్యక్తులకు వారు నిత్య భజనపరులు
వ్యర్థ చతురోక్తులు.. వెకిలి విన్యాసాల పరిహాసాలు
రాజకీయ రంగాన వెలిగిపోతున్న వింత భజంత్రీలు..!!
వంది మాగధులు వర్ణిస్తూ, వల్లించే స్తోత్రపారాయణలు
ప్రత్యర్థులపై సంధించే పసలేని విమర్శనాస్త్రాలు
నాయకుల మెప్పుకోసం సిగపట్లు... ఆపై భంగపాట్లు...!
కళ్ళప్పగించి వీక్షించే అమాయక జనాలకు... అవి
నిత్యనూతన నటనా చాతుర్యాల విశ్వరూపాలు..!!
నిరంతరం సాగే ఆ పొగడ్తల జల్లుల వెల్లువలు...
కాలం కలిసి వస్తే కొందరికి అవి కురిపిస్తాయి సిరులు
కాలం చెల్లిన వారికి అవి తిరుగులేని శాపాలు..!
అవకాశవాద రాజకీయాలకే అగ్రాసనాధిపత్యం...
ఆర్థిక గణాంకాలన్నీ వారి వద్ద అతి భద్రం
అపర భజనపరులకు అదొక లాభదాయక మార్గం..!!

తంగెళ్ల పాండురంగశర్మ

పాడు. ఆటో ముందు తెచ్చి పెట్టాడు. అందరం ఆటో ఎక్కాం. ఎక్కుతూ "న్యూ బోయిన్‌పల్లి బస్టాప్ వద్దకు తీసుకెళ్ళమని చెప్పాను. చెప్పిన పాయింట్ వద్దకు తీసుకెళ్ళాడు ఆటోవాలా! దిగి చుట్టూ చూశాను. అరె అక్కడ 'త్రినేత్ర సూపర్‌బజార్ లేదు. దాని దగ్గరలోనే రఘు తన ఇల్లు ఉంటుంది అని చెప్పాడు. దారి తప్పాను. కన్‌ఫ్యూజన్‌గా ఉంది. చీకటి పడుతోంది. నియాన్ దీపాలు జిగేల్‌మంటూ వెలుగులు విరజిమ్ముతున్నాయి. ఆటోవాడు ఉర్దూలో ఏదేదో మాట్లాడుతున్నాడు. బోసినోటివల్ల మాటల్లో స్పష్టత లేదు. డబ్బులిచ్చి ఆటో అతణ్ణి పంపించాను.

"నువ్వెప్పుడు గిట్లనే జేస్తవ్. ఇప్పుడెట్ల...?" నా భార్యామణి విసుక్కుంది.

రఘుకు ఫోన్‌చేసి విషయం చెప్పాను. వాడికి కోపం నశాలానికి అంటినట్టుంది.

"బాబాయ్ నీకేమనిజెప్పిన! జూబ్లీల దిగినంక నాకు ఫోన్ చేయమన్నానా లేదా...? ఇది సి.టీ బాగా తెలిసినోల్లే కాటగలుస్తరు అప్పుడప్పుడు! సరే అక్కన్నే ఉండుండ్రి. నేను వస్తోన్న!" వాడి స్వరంలో కించత్ కోపం, కాస్త విసుగు కనిపించింది.

ఉన్నచోటనే కదలకుండా ఉండి ఆతృతతో ఎదురు చూస్తూ వున్నాం.

ఇంతలో "బాబాయ్" అంటూ కారు దిగుతూ కనిపించాడు రఘు! "కూచోండ్రి" కార్ డోర్‌లు తెరిచాడు. పదినిమిషాల్లో ఇల్లు చేరుకున్నాం. ఫ్రెష్ అయ్యాం. హాల్లో కూచున్నాం. రఘు భార్య సుష్మ ఛాయ్‌తో ప్రత్యక్షమయింది.

"పెద్దమ్మా ఇక్కన్నుంచి చిలుకూరు ఎంత దూరం"

## జీనేదో!

నేననుకోలేదు
అణుబాంబు పడగనీడలో
యీ ప్రపంచం
ప్రశాంతతను పోగొట్టుకొని
బ్రతుకే ఒక శాపంగా
భయం భయంగా
అహర్నిశలూ ఆక్రోశిస్తూ
దీనంగా దిక్కులు చూస్తూ
భీతితో బిక్కుబిక్కుమంటూ
మరణం ముంగిట్లో
ముదుసలిలా ముడుక్కొని
పడుకోవలసి వస్తుందని
నేననుకోలేదు
అందుకే నేనంటానూ
ఓ మనిషీ!
మనసున్నవాడా!
గుండెలో పేరుకొన్న
కుళ్ళునంతా కడిగేసి
మంచీ-మమతా-
కరుణా-స్నేహాలను
రక్తనాళాల్లో పారిస్తే
హృదిలోపలి గదిమూలలు కదిలించి
కుటిలపు తలపులు మూసేస్తే
మనసులోని
మురికినంతా తుడిచేసి
మలినాలన్నీ వడబోసి
ఒకింత మానవతనూ
మరింత విశ్వశాంతినీ
ప్రతిష్ఠిస్తే
అణుబాంబే గాదు
దాని బాబు గూడా మరణిస్తాడు
కాబట్టి,
ఓ మనిషీ!
మనసున్నవాడా!
నీ హృదయాన్ని కదిలించు
గుండెలోని
హింసాంకురానికి గోరీకట్టు
పవిత్రమైన మనసులో
శాంతికి గుడికట్టు
నువ్వుబ్రతుకుతూ
ప్రపంచాన్ని బ్రతికించు
జీనేదో!

అయినాల కనకరత్నాచారి

## విషాద తిమిరాలు

ఇల్లు విడిచి వెళ్ళడం
మన చేతుల్లో వుంది
ఇంటికి చేరడం మటుకు
మన తలరాతల్లోనే వుంది
భాగ్యనగరంలో బయలుదేరిన
నిండుగర్భిణి రైలుకి
మార్గమధ్యంలో
మంటల గర్భస్రావం అయ్యింది
రైలు తల్లి ఒడిలోనే
ఆదమరచి నిద్రిస్తున్న
ప్రయాణీకులు పాపాయిలు
దీపావళి పటాసులయ్యేరు
భాగ్యనగరం
రాష్ట్రరాజధానే కాదు
విద్రోహులకు
దుశ్చర్యల శాల అయ్యింది
పార్కులు సినిమా హాల్లు
ఎక్కడ ఆనందం ఉల్లాసం
సీతాకోక చిలకలవుతాయో
అక్కడ వాటి ఊపిరికి ఉరివేసే
ఉపద్రవాల వధ్యస్థలి అయ్యింది
భారతదేశ ఆర్థిక రాజధాని
ముంబైలో తాజ్ ఒబేరాయ్‌లు
రెండొందల జీవాలను
నిర్దాక్షిణ్యంగా పేల్చిన
కసాయి వేదికలయ్యేయి
గడపదాటిన గృహిణులు
కార్యాలయాల్లో ఉద్యోగినులు
విద్యార్థినులు అందరినీ
కామాంధకారంతోనో
అధికార మదంతోనో
ప్రేమ ముసుగుతోనో
వజవజ వణికించే ఉగ్రవాదం
రావణకాష్ఠంగా రగులుతూనే వుంది
ప్రపంచం ఒక్కటిగా నిలిచి
ఉగ్రవాద భూతాన్ని భూస్థాపితం చెయ్యాలి

బద్ది నాగేశ్వరరావు

శృతి అడిగింది మా వదినని.

"ఓ ముప్పై కిలోమీటర్లుంటుందమ్మా! గుడి మామూలుగానే ఉంటది. మహిమ గొప్పదంటరు"

"అక్కా పబ్లిక్ బాగుంటదట కదా! దర్శనం అవుతుందా?" అడిగింది యశోద.

"భక్తులు వేయిలమంది ఒంటరు. మబ్బుల పోతనే దర్శనం అలుకగ అయితది చెల్లె!"

వది సమాధానంతో మాలో ఆరాటం పెరిగింది. క్షణ క్షణం చూడాలనే తపన పెరిగి మనసు ఓ పట్టాన నిలువ డంలేదు. ఎప్పుడు తెల్లారుతుందా ఎప్పుడు చూద్దామా అని మనస్సు ఉవ్విళ్ళు ఊరుతోంది.

ప్రౌఢ వయస్సు దాటిన వదిన పసిమిఛాయలో నుదుట కుంకుమబొట్టు... తలలో అక్కడక్కడ మెరుపు తీగల్లా తెల్లని వెంట్రుకలు ఆమె అనుభవాన్ని తెలుపుతున్నాయి.

"నాన్నా చిలుకూరి గుడి చుట్టూ 108 ప్రదక్షిణాలు చేసి దర్శనం చేసుకుంటే మనసులోని కోరికలు నెరవేరు తాయట!"

"ఔను బాబూ నేను విన్నాను, పెద్దగా ఆసక్తి చూపని నేను ఉద్యోగ జీవితంలో నువ్వు, స్థిరమయినంక అప్పుడు నాకనిపించింది. ఏదో మానవాతీతమైన సూపర్‌పవర్ ఉందని! మీరు బాగుపడుతున్నారంటే... మీ జీవితాలు ఓ దరికి చేరుతున్నాయంటే తండ్రిగా ఆ శక్తికి తలవంచు తాను. రాజీపడతాను"

హాల్లో స్టీరియోఫోనిక్‌లో వినిపిస్తోన్న మహేంద్రకపూర్ పాట 'ఏ నీలి గగన్ పే...' మనస్సును ఎక్కడికి తీసుకెళ్ళి పోతోంది.

రఘు కూతురు సంజు బొమ్మలతోటి ఆడుతోంది. కోడలు సుష్మవంటింట్లోకి పోయింది. రఘు జంటనగ రాల సంకీర్ణసంస్కృతిని, విశిష్ట ప్రదేశాల, ఉరుకుల పరుగుల నగర యాంత్రిక జీవనాల గురించి చెబుతున్నాడు.

"చిన్నత్తమ్మా వంట తయారయింది. భోజనాలకు లేవండి" వంటగదిలోంచి సుష్మ పిలుపు. దేశీయ్ కోడి

కూర ఘుమ, ఘుమలు ముక్కుపుటాలకు తగిలి నోరూరుతోంది.

"మీ అన్న నీకు దేశీయ్ కోడి ఇష్టమని కోయించి డ్రెసింగ్ చేయించుకుని తీసుకువచ్చిండు. నీ కొరకు చూసి చూసి ఇందాకనే ఆఫీసు పనుందని వరంగల్ బోయిండు" ఏదో సంజాయిషీ ఇస్తున్నట్టు వదిన చెప్పింది. మా కుటుంబ సభ్యుల్లో ఎవరికీ ఆపద వచ్చినా పాలుపంచుకునేది ఈ అన్ననే. అతనికి ఆత్మగుణం. మా నాన్న అనేది మాతో అన్న గురించి 'వాడొట్టి కుక్కపేగు లోడని!' అతనిది సున్నిత హృదయం. ఏదన్నా కష్టమొస్తే కసురుకునేది, వెంటనే ఆదుకునేది, తెలియకుండానే కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి.

రాత్రి ఎనిమిదవుతోంది. ఏవేవో గత జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ భోజనాలు ముగించాం. ముచ్చట్ల పరంపర కొనసాగుతూనే ఉంది. రాత్రి పదకొండవుతోంది.

"ఏమయ్యా ఇగచాలు పిల్లలతోటి ముచ్చట్లు. రాత్రి బాగా పొద్దుపోయింది. పడుకోండ్రి. మబ్బుల్నే చిలుకూరు బయలుదేరాలె! తెల్లారితే ట్రాఫిక్ ఎక్కువయితది!" హెచ్చరించింది వదిన.

"ఔనమ్మా! పెద్దమ్మా చెప్పింది కరెక్ట్. తెల్లారితే ట్రాఫిక్ పెరుగుతది నాన్నా!" చెబుతూ బెడ్‌మీదకు పోయి మేనువాల్చిండు మా అబ్బాయి. వాడు హైద్రాబాద్‌లోనే ఇంజనీరుగా జాబ్ చేస్తున్నాడు. వాడికి ఇంతకు ముందే చిలుకూరు అనుభవం ఉంది.

రాత్రిమూడు గంటలకు అలారం మోగింది. అందరం లేచాం. కాలకృత్యాలు, స్నానసంధ్యాతంలు ముగించుకున్నాం. తయారయి చిలుకూరుకు కారులో బయలుదేరాం. మబ్బుల రోడ్‌మీద ట్రాఫిక్‌లేదు. కారు సాఫీగా వెళ్ళిపోతోంది. కాంకర్లుపోయే చలి, డిసెంబరు మాసం సిటీ బయట పరిసరాలను పొగమంచు కప్పి ఉంది. ప్రయాణానికి కాస్త అంతరాయం ఏర్పడింది. దారితప్పి పొరపాటు వేరే రూట్లో వెళ్ళాం. పాదాచారులు కనబడ్డంలేదు. ఫుట్‌పాత్ డ్వెల్లర్స్ ఫ్లాట్‌ఫాంమీద చద్దర్లు కప్పుకుని జోగుతున్నారు.

దూరానా ఓ ఆశాకిరణం! ట్రాఫిక్ పోలీస్ రూపంలో! వింటర్ సూటు ధరించి ఓ చేతిలో లాటీ... మరో చేతిలో టార్చి ఉన్నాయి.

రఘు కారును పోలీసు దగ్గర ఆపాడు. "బాయ్‌సాబ్ చిలుకూరు ఎట్లా బోవాలె?" అడిగాను.

"బయ్యా రాంగ్ రూట్ పే ఆగయే ఆప్‌లోగ్. పీచె పాంచ్ కిలోమీటర్ వాపస్ జాకె వాంహాసే లెఫ్ట్ జాయియే!"

"టీక్ హై సాబ్! శుక్రియా!" వాపస్ వెళ్ళిపోయాం. చిలుకూరు దరిదాపుల్లో ఉన్నాం. గుళ్ళో గంటలు... బాలాజినామస్మరణ హోరెత్తుతున్నాయి. భుక్తి, భక్తి, ముక్తి, ప్రశాంతత, కోరికలు పలు అంశాలు ప్రజల్ని దేవాలయాలవైపు మళ్ళిస్తున్నాయి. జీవితం అనుభవించి

## తెంచుకోలేంగదా!

**కు**ర్లీ కోల్పోయిన గుండెల్లా
రైతుల గుండెకాయలు
చీకటిని మింగిన చలిలా
వణికిస్తున్న ధరల సెగలు
వొంగిన వెన్నెముకలపై
పేర్చిన సెజ్‌ల బండరాళ్ళు
పచ్చనిపొలాలనిండా
పరిశ్రమల శవాలు
కుంభకోణాల సుడులమధ్య
ఇరుక్కున్న సగటు కలలు
రాం రాబర్ట్ రహీంల
అంగీలలో దాగిన పిస్తోళ్ళు
క్రమశిక్షణ బాధ్యత
అచ్చుకాని డిక్షనరీలోని మాటలు
జండాల ఎజండాల హోరుకు
ఊపిరాగిపోతుందన్న దడ
అరవై ఏళ్ళ నా యీ స్వేదసాధం
నత్తివాని నోటి వేదం
అక్షరాల అమ్ములు
అమ్ములపొదిలో భద్రంగా
ఈ నా శిధిలాక్షర కుటికి
ఏ ఆశతో ఆహ్వానించను
అట్లాగని
ఒక్క ఆశనూ తెంచుకోలేం గదా!

*ముని సుందరం*

యాభైపైబడిన వయసువారు భక్తి, ఆధ్యాత్మకత వైపు మళ్ళుతున్నారు. మబ్బువీడి ఉదయపు ఎండ తేటగా కాస్తోంది. పిల్లలు 108 ప్రదక్షిణలు చేశారు. బాలాజీ దర్శనం చేసుకున్నాం.

"ఏమోయ్ చిలుకూరు బాలాజీ స్వామి మహిమ గొప్పదట! కోరుకున్నవి నెరవేరుతాయట!" యశోదతో అన్నాను.

కళ్ళుమూసుకునే 'అవునన్నట్లు' తలూపింది. రావి చెట్టు కింద కూచున్నాం. ఉదయం పూట వీచేగాలి ఒంటికి చల్లగా తాకుతోంది. పక్కనే శివాలయం నుండి ఓంకారనాదం అలల్లో తేలుతూ వీనులకు సోకుతోంది. మనస్సులో త్రినేత్రుడు దృశ్యమానమయ్యాడు.

భక్తులారా హారతి పళ్ళెంలో ఎలాంటి కట్నకానుకలు వేయకూడదు. ఇక్కడ అలాంటి సాంప్రదాయం లేదు" పూజారి మాటలు. ఆశ్చర్యమేసింది. గుళ్ళల్లో భక్తుల్ని దోచుకునే పూజార్లను చూశాను. ఇంకా ధర్మం బతుకుతోంది అనుకున్నాను.

"నాన్న ఆకలయితంది" శృతి మెల్లగా చెవిలో చెప్పింది. గుడి వెలుపలికి దారి తీశాను. చుట్టూ చూశాను. అల్లంత దూరానా ఓ చిన్న హోటల్ కనబడింది. అందులోకిపోయి టిఫిన్ ముగించాం. సికింద్రాబాద్‌కు తిరుగు ప్రయాణం మొలయింది. ట్రాఫిక్ బాగా పెరిగింది. రణగొణల మధ్య ట్రాఫిక్‌ను చీల్చుకుంటూ కారు నెమ్మదిగా పోసాగింది.

రోడ్లు ఎంత విశాలమయినా ట్రాఫిక్‌కు సరిపోవడం లేదు. ఎటుచూసినా కిక్కిరిసిన వెహికిల్స్. జనసమ్మర్దం, కంటిచూపుకు అందని బహుళ అంతస్తుల భవనాలు, షాపింగ్‌కాంప్లెక్స్‌లు,కళాతోరణాలు... కూడళ్ళలో రంగు రంగుల పూల చమాన్లు...హోర్డింగ్‌లు, కటౌట్లు, ఫెక్సీలు, జీన్స్, స్కర్ట్స్, సారీస్... సీతాకోక చిలుకల్లా పలు వేషధారణల్లో యువతీయువకులు, పలుభాషలు... పలు యాసలు... సంకీర్ణ సంస్కృతి... నోరెళ్లబెట్టాను.

"రఘు కారు సి.ఎమ్.ఆర్ వైపు పోనీయ్!" సెలవిచ్చింది యశోద.

"చిన్నమ్మ సి.ఎమ్.ఆర్ షాప్ వచ్చింది" కార్ పార్క్ చేస్తూ చెప్పాడు. డోర్లు తెరుచుకుని దిగాం. ముఖద్వారం వద్ద సజీవ శిల్పాల్లా ఉన్న పాలరాతి బొమ్మలు స్వాగతం పలుకుతున్నాయి. షాప్ అంతర్భాగం ఇంద్రభవనంలా ఉంది. అద్దాల షోకేసుల్లో వివిధ రకాలు దుస్తులు లైట్ల కాంతుల్లో మెరిసిపోతున్నాయి. కాంతిలో బట్టల నాణ్యత తెలియడం లేదు. యశోద కళ్ళు మరీ పెద్దవి చూస్తోంది.

## ఆర్థికశాస్త్రం!

కళ్ళు దృష్టిని
ప్రసాదిస్తాయి
ఈ సమాజానికవి
కొరతపడ్డాయి
ఆర్థికమాంధ్యం
ఎందుకొచ్చిందంటే
సమాజానికి
దృష్టిమాంద్యం కాబట్టి

## సంపాదకుడు

ఒక మాసపత్రిక
నడపడమంటే
కత్తిమీద సాములాంటిది
కవులు కత్తుల్లాంటివారు
సమాజంతో యుద్ధం చేస్తుంటారు
సంపాదకుడు మాత్రం
రాయబారిగా భారం మోస్తుంటాడు!

## నేటి కవిత

నవ నిర్మాణానికి
చేతులతో
కాంక్రీటు కలపడమే కాదు
చేతులు కూడా తడపాలి!!

గుడిమెట్ల గోపాలకృష్ణ

తన్ను తానే మరిచిపోయింది.

"ఏమోయ్ ఈలోకంలో ఉన్నవా?" చిన్నగా కదిపాను. తేరుకుని "ఏమయ్యా ఇంద్రభవనం ఎట్లుందో గాని గిదేనాను ఇంద్రభవనం లెక్క అనిపిస్తుంది" ఆశ్చర్యంతో అంది యశోద.

యశోద మొదటిసారి సిటీకొచ్చింది. తనకు అన్నీ దిగ్భ్రమ కల్గిస్తున్నాయి. మిలియనేర్స్... మల్టిమిలియ

నేర్స్... మల్టీప్లెక్స్‌ల నివాసాలు అద్దాల మేడల్లో... ఎ.సి గృహాల్లో... గుక్కెడు గంజి, జానెడుగుడ్డ దొరకని ఎన్నో బతుకులు రోడ్లమీద...!! అన్నీ ఇక్కడే కనబడతాయి. ఒక్కడి దగ్గరే కోట్ల ధనం ఎందుకు మూలుగుతోంది? ఏమిటీ తారతమ్యం? అంతు చిక్కని ప్రశ్నలు! మనసు మూలుగుతోంది. రక్తం సలసల కాగుతోంది.

ఓ బ్లాంకెట్, శృతికి ఓ సల్వార్ సూట్ కొనుక్కుని సి.ఎమ్.ఆర్ నుండి బయటపడ్డాం.

"ఏమయ్యా పట్నం వస్తే పైసలు బాగా తీసుకచ్చు కోవాలె! ఎన్నో కొనుక్కోవాలనిపిస్తంది" డబ్బులు ఒడిచి పోయిన పరిస్థితిని చూసి దీనంగా అంది యశోద.

"అవునోయ్ డబ్బులున్నోళ్ళే ఇక్కడ బతుకగలరు"

దార్లో తెలిసిన 'రాము' వాళ్ళింటికి వెళ్ళాం. వాళ్ళు మా ఊరు నుంచి వచ్చి ఇక్కడ సెటిలయ్యారు. చాన్నాళ్ళ తర్వాత కలుసుకున్నాం. ఎందుకోఆప్యాయతగా రిసీవ్ చేసుకున్నట్టు అనిపించలేదు. మొక్కుబడిగా చాయ్ ఇచ్చినట్టూ అనిపించింది. రాము పదే పదే వాచ్ చూస్తున్నాడు.

"రామూ ఏమైనా అర్జంటు పనుందా...?"

"ఆఁ... అదేం లేదు" అన్నాడు. కాని అతని మొహం ఆగమాగంగా కనబడ్డది. సిటీలో ఎవరిని జూసినా ఉరుకులు, పరుగులో కనిపించినయి.

## వయసు గారడి!

క్లాసులో ముసురుపట్టినట్లు
కురుస్తున్న పాఠం మీద
దృష్టి ససేమిరా
లగ్నం కావడంలేదు
పసితనం ఇంకా
పూర్తిగా వదలీ వదలని
ఇంటర్ విద్యార్థిని మనసు
పక్కచూపులు చూస్తున్నది
వచ్చీరాని నూనూగు మీసాల కుర్రాడి
లేలేత
ముఖం వైపు
దేహం వైపు
విభ్రాంతితో
ఆకర్ణాంత నేత్రాలతో!

**ఏ. సూర్యప్రకాశ్**

## సాక్షులు

నేతల
వాగ్దానాలు / నీరు
ఎండమావులై / ఆవిరై
నింగిని చేరుతున్నాయి
వాగ్దానాలు అక్కడే
ఆకాశమంతెత్తున వుంటే
నీరు
పల్లమెరుగునట్లు
నేలను చేరుతున్నాయి
నింగికి నేల
నేలకు నింగి
ఒకరికొకరు
సాక్షులే!!

**పి. మాధవరావు**

ఇహ ఉండాలనిపించలేదు. లేచి బయలుదేరాం.

కారు న్యూబోయిన్ పల్లి వైపు కదిలింది. ట్రాఫిక్, గోల, హార్న్‌లు..., శబ్దకాలుష్యం...., గాలి కాలుష్యం..., జలకాలుష్యం...., మమతల కాలుష్యం..., మానవీయ బంధాల కాలుష్యం... అంతా కాలుష్యం...!! ఎక్కడో చదివిన మాటలు మదిలో మెదలసాగాయి.

'ఎత్తైన భవనాలు-చిన్న మనసులు, విశాలమైన దారులు-సంకుచిత స్వభావాలు, పెద్ద ఇళ్ళు-చిన్న కుటుంబాలు, ఖర్చు ఘనం-తృప్తి స్వల్పం. సౌఖ్యాలు అపరిమితం-సమయం పరిమితం, నిపుణులు అపారం -సమస్యలు నిరంతరం, డిగ్రీలు ఎన్నో-ఇంగితం కొంతే, విజ్ఞానం ఎంతో - వివేకం కొంతే, ఆస్తులు పెరుగు తున్నాయి- మానవీయ విలువలు తరుగుతున్నాయి...!' నిర్లిప్తంగా నిట్టూర్చాను.

ఇంటికి చేరుకున్నాం. మధ్యాహ్నం రెండయింది. వదిన మా కోసం ఎదురుచూస్తోంది. భోంచేసి కరీం నగర్‌కు బయలుదేరాం. ఇంటోకెళ్ళి వెళ్ళేప్పుడు మాతో వస్తానని మనుమరాలు సంజు ఒకటే ఏడుపు. ఆమెను బుజ్జగించి... మురిపించి... మరిపించి మాయ జేసి జూబ్లీకి ఆటో ఎక్కాం. నాకు మాత్రం సంజు బిక్కు, బిక్కు చూపులే కళ్ళల్లో కదలసాగినయి. ■